TEL : T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు

తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

సంపుటి : 01 సంచిక : 248 | బుధవారం మే 14 2025 | పబ్లిషర్ హైదరాబాద్ | పేజీలు 5 | వెల-5

## కుటుంబ సమేతంగా సిఎంను కలిసిన సమాచార కమిషనర్లు



హైదరాబాద్,మే13 :
జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సమాచార కమిషనర్లుగా నియమితులైన నలుగురు మర్యాదపూర్వకంగా కలిశారు. వీరంతా కుటుంబ సమేతంగా కలిసి సిఎంకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన సమాచార కమిషనర్లు పీవీ శ్రీనివాసరావు, బోరెడ్డి అయోధ్యరెడ్డి, దేశాల భూపాల్, మొహిసినా పర్వీన్‌లు తమ కుటుంబాలతో సిఎంను కలవడం విశేషం. వారికి సిఎం అభినందనలు తెలిపారు.

## సిబిల్ స్కోర్‌తో సంబంధం లేదు

### రాజీవ్ యువ వికాసం స్కీమ్‌పై భట్టి





భద్రాద్రి కొతగూడెం,మే13 :
రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం స్కీమ్‌ను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. అయితే.. సిబిల్ స్కోర్ ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తారని ప్రచారం జరగడంతో యువతలో ఆందోళన నెలకొంది. గ్రామ యువతకు సిబిల్ స్కోర్‌పై పెద్దగా అవగాహన ఉండదని.. స్కీమ్ గైడ్ లైన్స్‌లో ఈ అంశాన్ని చేర్చొద్దని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో రాజీవ్ యువ వికాసం స్కీముపై డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క క్లారిటీ- ఇచ్చారు. సిబిల్ స్కోర్‌తో రాజీవ్ వికాసం స్కీమ్‌కు ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. అవగాహన లేని కొన్ని సోషల్ మీడియా, ఇతర సంస్థలు సిబిల్ స్కోర్ విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్నాయని అన్నారు. ఈ స్కీమ్‌కు సంబంధించి మండల స్థాయిలో ప్రాసెస్‌ను ప్రారంభమైందని.. జూన్ రెండవ తేదీ కల్లా లబ్ధిదారులకు మంజూరు లెటర్లు అందజేస్తామన్నారు. నిరుద్యోగ యువత తలెత్తుకొని బతికెందుకు రాజీవ్ యువ వికాస పథకాన్ని తీసుకొచ్చామని చెప్పారు. మంగళవారం భద్రాద్రి కొతగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గంలోని బయ్యారం, టేకులపల్లి మండలాల్లో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు భట్టి శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజీవ్ యువ వికాసం లాంటి స్కీమ్ భారత దేశంలోనే ఎక్కడ లేదని అన్నారు. రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువకులు వాళ్ల కాళ్ళ మీద వాళ్ళు నిలబడేందుకు స్వయం ఉపాధి అవకాశాన్ని ఎంచుకొని ఎదగడానికి రాజీవ్ యువ వికాసం స్కీమ్ ఒక వరం లాంటిదన్నారు. పది సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఎలాంటి భృతిని, ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని మండిపడ్డారు. గత పది సంవత్సరాలు తెలంగాణ యువత నిరాశ నిస్పృహల్లో బతికిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 52,000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని పేర్కొన్నారు. మిగిలిన ఉద్యోగాల భర్తీకి కోసం జాబ్ క్యాలెండర్ ప్రకటించామని గుర్తు చేశారు. ఇల్లందు నియోజకవర్గంలోని తులారం ప్రాజెక్ట్, బయ్యారం పెద్ద చెరువు మరమ్మత్తులతో పాటు- ఇల్లందు ప్రాంతంలో సర్వే చేసి నివేదికను తయారుచేసి సీతారామ ప్రాజెక్టు ద్వారా నీళ్లందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలిపారు.

## అప్పటి వరకు తెలంగాణ పిల్లలకు ఏపీలో స్థానికత్వం కల్పించాలి

### : పొన్నం ప్రభాకర్



హైదరాబాద్:
రాష్ట్రంలో సైనిక్ స్కూల్ ఏర్పాటు చేసే వరకు ఏపీలో తెలంగాణ పిల్లలకు స్థానికత్వం కల్పించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. కేంద్రం, ఏపీ సర్కార్ నిర్ణయంతో సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష రాసిన 20వేల మంది విద్యార్థులు నైరాశ్యంలో ఉన్నట్లు తెలిపారు. దేశంలో దాదాపు అన్ని రాష్ట్రాల్లో సైనిక్ స్కూళ్లు ఉన్నాయని, తెలంగాణలో తొందరగా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయంలో కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డి జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## 18న గోశాల నిర్వాహకులు, గోపోషకుల సదస్సు



2 లో

హైదరాబాద్:
మండే ఎండలతో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గోశాలలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి, పరిష్కార మార్గాలు కనుగొనే లక్ష్యంతో ఈ నెల 18న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు హైదరాబాద్ లకడీకాపూల్‌లోని శ్రీ వాసవి సేవా కేంద్రంలో రాష్ట్రస్థాయి గోశాలల నిర్వాహకులు, గోపోషకుల సదస్సు నిర్వహిస్తున్న సేవ్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు 'విజయ్ రామ్' మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## పాలన అంటే ప్రతిపక్షాలపై దుమ్మెత్తిపోయడం కాదు

- కొనుగోలు కేంద్రాల్లో రైతులకు గన్నీ బ్యాగుల కొరత
- ధాన్యం కేంద్రాల్లో కనీస సౌకర్యాలు మృగ్యం
- రైతుల ఆత్మహత్యలకు మీరే కారణం
- బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శలు




హైదరాబాద్,మే13:
ప్రభుత్వాన్ని నడపడం అంటే ప్రతిపక్షాలపై దుమ్మెత్తిపోసినంత సులువు కాదని.. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనపై దృష్టి సారించాలని.. రైతుల కష్టాలను తీర్చాలని డిమాండ్ బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. రైతులను గాలికి వదిలేసి.. అందాల పోటీ-లు నిర్వహిస్తున్న తీరుపై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు గన్నీ బ్యాగులను సమకూర్చడంలో ప్రభుత్వం వైఫలయ్యం చెందిందన్నారు. ధాన్యాన్ని లారీలకు ఎక్కించే హమాలీలను సమకూర్చడంలో విఫలమైందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పించడంలో, గొప్పగా చెప్పిన బోనస్ అందజేయడంలో ఘోర వైఫల్యమంటూ ధ్వజమెత్తన్నారు. మిగతాద్ది 2 లో



2 లో

## హరీష్ రావుకు మంత్రి ఉత్తమ్ కౌంటర్

హైదరాబాద్:
సీఎం రేవంత్ రెడ్డి ధాన్యం కొనుగోళ్లను వదిలేసి అందాల పోటీల చుట్టూ తిరుగుతున్నారంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు చేసిన వ్యాఖ్యలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కౌంటరిచ్చారు. ఈ మేరకు ధాన్యం కొనుగోళ్ల లెక్కలను విడుదల చేశారు ఉత్తమ్. ఈ ఏడాది రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసినట్లు ఉత్తమ్ పేర్కొన్నారు. 43. 10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. ప్రతి విషయంలో తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని హరీష్ కు ఉత్తమ్ హితవు పలికారు. ఒకసారి హరీష్ లెక్కలు చూసి మాట్లాడితే మంచిదని సూచించారు.



## చార్మినార్ వద్ద సుందరీమణుల సందడి

- గ్రూప్ ఫోటోలు దిగిన అందాల అతివలు
- లాడ్ బజార్‌లో షాపింగ్ చేసిన ముద్దుగుమ్మలు

హైదరాబాద్,మే13
ప్రపంచ సుందరీమణులు మంగళవారం సాయంతరి హైదరాబాద్ పాతబస్తీలో సందడి చేశారు. చార్మినార్ దగ్గర 109 దేశాల అందగత్తెలకు రెడ్ కార్పెట్ తో.. సంప్రదాయ అరబ్బీ మర్ఫా సంగీతంతో స్వాగతం పలికారు. చార్మినార్ అందాలను, చుట్టుపక్కల ప్రాంతాలను తమ సెల్ ఫోన్లలో బంధించుకున్నారు. ఆ తర్వాత చార్మినార్ దగ్గర ప్రత్యేక ఫోటో షూట్‌నిర్వహించారు. లాడ్ బజార్ లోని తొమ్మిది ప్రముఖ దుకాణాల్లో ఈ సుందరీమణులు షాపింగ్ చేసారు. గాజులు, ముత్యాల హారాలు, ఇంకా అలంకరణ వస్తువులు కొనుగోలు చేయడమే కాక.. అక్కడే గాజులు తయారీ విధానాన్ని కూడా స్వయంగా వీరు పరిశీలించారు.

2లో..

## కాంగ్రెస్ ప్రభుత్వంపై వరుస పోరాటాలకు సిద్ధం కావాలి: కేటీఆర్



మిగతాది 2లో

హైదరాబాద్:
కాంగ్రెస్ ప్రభుత్వంపై వరుస పోరాటాలకు సిద్ధం కావాలని భారాస శ్రేణులకు ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపునిచ్చారు. రైతుల ఆత్మహత్యలు, వారి సమస్యల పరిష్కారంపై రాబోయే రోజుల్లో భారాస విస్తృత పోరాటాలు చేస్తుందని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ నేతలతో కేటీఆర్ హైదరాబాద్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..



## మను ధర్మాన్ని ఆదివాసీలపై రుద్దేందుకు బీజేపీ ప్రయత్నం: మంత్రి సీతక్క

» అంబేద్కర్ రాజ్యాంగం వల్లే నాకు మంత్రి పదవి » జన్నారంలో మంత్రి సీతక్క » ఆదివాసీ గిరిజనులు రాజకీయాల్లో రాణించాలన్న » చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

జన్నారం:
బీజేపీ, ఆర్ఎస్ఎస్ వనవాసి పేరుతో మను ధర్మాన్ని ఆదివాసీలపై రుద్దే ప్రయత్నం చేస్తున్నాయని మంత్రి సీతక్క అన్నారు. కేంద్రంలో ఏకంగా రాజ్యాంగాన్నే మార్చే కుట్ర జరుగుతుందన్నారు. ఈ కుట్రలను ఆదివాసీ బిడ్డలు తిప్పికొట్టాలన్నారు. ఇవాళ మంచిర్యాల జిల్లా జన్నారంలో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆదివాసీల ప్రతినిధుల శిక్షణ శిబిరంకు చీఫ్‌గెస్ట్ చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తో కలిసి పాల్గొన్నారు. తాత ముత్తతలు ఇచ్చిన అస్థిత్వాన్ని ఆదివాసులు కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. మిగతాది 2లో

# సంపాదకీయం



## దృఢనిశ్చయం

ప్రధాని నరేంద్ర మోదీ ఎలాంటి శషభిషలూ లేకుండా కుండబద్దలు కొట్టారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తూ వాణిజ్యం అంటే కుదరదని, ఉగ్రవాదానికి ఊతమిస్తూ నీళ్లు కావాలంటే చెల్లదని, ఉగ్రవాదానికి అండదండలందిస్తూ చర్చలంటే అంగీకరించబోమని, అణు బెదిరింపులు తమను భయపెట్టలేవని మోదీ పంపిన సందేశంతోనైనా పాకిస్తాన్ ఇకపై బుద్ధెరిగి ప్రవర్తించాలి. జాతినుద్దేశించి సోమవారం ఆయన చేసిన ప్రసంగం ఆద్యంతమూ కశ్మీర్ విషయంలో పాక్ తీరుతెన్నులపై భారత్ వైఖరిలో వచ్చిన మార్పునకు అద్దం పట్టింది. ఒక కొత్త క్రమం బయల్దేరిందన్న సంకేతాన్నిచ్చింది. ఇకపై ఉగ్రవాదులనూ, వారికి సాయం చేసే ప్రభుత్వాన్నీ వేర్వేరుగా పరిగణించబోమని ఆయన ప్రకటించటం ఒక్క పాకిస్తాన్ మాత్రమే కాదు...ప్రపంచ దేశాలన్నీ గమనించాల్సిన అత్యంత కీలక అంశం. కాల్పుల విరమణ తాత్కాలిక దశేనని, ఉగ్రవాదం శిరసెత్తినప్పుడల్లా 'ఆపరే షన్ సిందూర్' కొనసాగుతూనే వుంటుందని మోదీ చెప్పటం గమనార్హం. ఉగ్రవాదం విషయంలో అమెరికా నిర్లిప్తంగా ఉంటున్నది. 2001లో తమ దేశంలో ఉగ్రవాద దాడులు జరిగినప్పుడు 'ఉగ్ర వాదంపై యుద్ధం' పేరిట ప్రపంచంలో ఎక్కడున్నా ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలిస్తామని ప్రక టించిన అమెరికా... కశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తున్న పాకిస్తాన్‌ను ఎప్పటికప్పుడు వెనకేసు కొస్తోంది. మొన్నటికి మొన్న పాక్‌కు ఐఎంఎఫ్ అప్పు పుట్టడంలో యథోచితంగా సహకరించింది. దాని చీకటి వ్యవహారాలు తెలియనట్టే ప్రవర్తిస్తూ ఎప్పటికప్పుడు నిధులూ, ఆయుధాలూ ఉదారంగా అందిస్తోంది. ఈ నేపథ్యంలోనే 'ఆపరేషన్ సిందూర్' కొనసాగుతుందని మోదీ ప్రకటించాల్సి వచ్చింది. దారుణ ఉదంతాలు జరిగినప్పుడల్లా ఏదో కారణం చూపి పాకిస్తాన్‌ను గట్టెక్కి స్తున్న దేశాలు ఇకముందు దీన్ని గమనించుకోక తప్పదు. ఎంతటి క్లిష్టసమయాల్లోనైనా పట్టువిడుపులు ప్రదర్శించటంలోనే పరిణతి వ్యక్తమవుతుంది. 'ఆపరేషన్ సిందూర్'తో పాకిస్తాన్‌లోని ఉగ్రమూకల స్థావరాలను ధ్వంసం చేయటంలోనూ, అక్కడి సైన్యం ప్రతిఘటనను తిప్పికొట్టడంలోనూ తెగువనూ, సాహసాన్నీ చూపిన భారత్... లక్ష్యసాధన పూర్తికాగానే కాల్పుల విరమణకు కూడా సిద్ధపడి తన పరిణతిని తెలియజెప్పింది. కానీ విఫల రాజ్యం అనే పేరును సార్థకం చేసుకుంటూ కాల్పుల విరమణకు ఒప్పుకున్నట్టే ఒప్పుకుని ఆ వెంటనే ఉల్లంఘించి పాక్ తన నైజాన్ని చాటుకుంది. ఆ దేశంలో రాజకీయ నాయకత్వానికీ, సైన్యానికీ ఎప్పుడూ సరైన సంబంధాలు ఉండవన్నది ప్రపంచానికి తెలిసిన సత్యం. కానీ సైనిక దళాలు సైతం ముఠాలుగా చీలివున్నాయని, వాటిపై ఎవరికీ అదుపులేదని తాజా పరిణామాలు నిరూపించాయి. ఈ నిజాన్ని గ్రహించకుండా, పాకిస్తాన్‌కు చీవాట్లు పెట్టకుండా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అణు యుద్ధాన్ని నివారించామని స్వోత్కర్షకు పోవటం... భారత్, పాక్‌లను ఒకే గాటన కట్టడం ఆశ్చర్య కరం. పాకిస్తాన్ చర్యల పర్యవసానం తమ వరకూ రానేరాదన్న భ్రమేదో ఆయనకున్నట్టుంది. కానీ ఉగ్రవాదాన్ని దుంపనాశనం చేయకపోతే అది ఏ దేశాన్నీ విడవకుండా మింగేస్తుందని ట్రంప్ గ్రహించటం అవసరం. ఉగ్రముఠాలను ప్రోత్సహించి ఊచకోతలను సాగిస్తున్న దేశాన్ని ఎవరైనా ఎలా ఉపేక్షించగలరు? దాని దగ్గర అణ్వాయుధాలున్నాయనీ, అది ముప్పు కలిగిస్తుందనీ... కనుక నోర్మూసుకు పడివుండాలనీ ట్రంప్ చెప్పదల్చుకున్నారా? వాణిజ్యాన్ని ఆపేస్తానని బెదిరించటంవల్ల రెండు దేశాలూ దారికొచ్చి కాల్పుల విరమణకు ఒప్పుకున్నాయని ఆయన అనటం కూడా అత్యంత అభ్యంతరకరమైంది. ఇలాంటి తర్కంతో ప్రోత్సహిస్తున్నదెవరినో గమనించుకుంటున్నారా? తాను ప్రపంచ దేశాలతో అధిక సుంకాల పేరిట యుద్ధం సాగిస్తున్నారు. గాజాలో ఇజ్రాయెల్‌ను నియంత్రించటం లేదు. అక్కడి మారణకాండను ఆపటం లేదు. మరి భారత్%-%పాక్ విషయంలో ఇంత ఆత్రుత దేనికో? ఎవరూ కోరకుండానే కశ్మీర్ సమస్యలో వేలెడతానని ఆయన తనకు తానుగా ఎలా చెప్పుకుంటారు? 2019లో సైతం ట్రంప్ ఇవే తరహా మాటలు మాట్లాడారు. ఆ తర్వాత జ్ఞానో దయమై ఆ సమస్యను రెండు దేశాలూ చర్చించి పరిష్కరించుకుంటాయని స్వరం మార్చారు. మళ్లీ ఇప్పుడేమైంది? తాజా ఘర్షణలకు మూలం ఎక్కడున్నదో ఆయన గ్రహించలేకపోయారని ట్రంప్ మాటలు గమనిస్తే తెలుస్తుంది. పహల్గామ్‌లో 26మంది పర్యాటకుల్ని పొట్టనబెట్టుకున్న ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్'ని ప్రారంభించింది. పాక్‌లోని 24చోట్ల ఉగ్రముఠాల స్థావ రాలను ధ్వంసం చేసింది. వందమంది ఉగ్రవాదుల్ని మట్టుబెట్టింది. కశ్మీర్‌లో ఉగ్రవాదులు చేసిన దాడికిది ప్రతీకారమే తప్ప కశ్మీర్ సమస్య పరిష్కారాన్ని ఉద్దేశించి మొదలెట్టిన దాడులు కాదు. అమెరికాకు చిత్తశుద్ధి ఉంటే ఉగ్రవాదులకు ప్రోత్సాహం అందించినంతకాలమూ తమ వైపుగా ఎలాంటి సాయమూ అందబోదని పాకిస్తాన్‌కు చెప్పాలి. ఆ దేశంతో సంబంధ బాంధవ్యాలు కొన సాగించే దేశాలపై కూడా ఆంక్షలుంటాయని ప్రకటించాలి. కానీ అందుకు విరుద్ధంగా ఆ దేశం కారణంగా నష్టపోతున్న భారత్‌నూ, దాన్నీ ఒకే గాటన కట్టడం ఎలాంటి సందేశం పంపుతుంది? ఇరు దేశాల మధ్యా చర్చలంటూ ఉంటే అది కేవలం పాక్ ఆక్రమిత కశ్మీర్‌పైనా, ఉగ్రవాదుల అప్పగింతపైనా మాత్రమే ఉంటాయని తన సందేశంలో మోదీ చెప్పటం ప్రశంసించదగ్గది. అమెరికా పోకడలు గమనిస్తే వర్తమాన ప్రపంచంలో ఎలాంటి న్యాయం అమలవుతున్నదో స్పష్టంగానే అర్థమవుతుంది. దశాబ్దాలుగా చీకాకు పెడుతున్న ఉగ్రవాద సమస్యపై మోదీ దృఢ నిశ్చయాన్ని ప్రకటించటం ఈ తరహా న్యాయాన్ని ప్రశ్నించటమే!

# పాలన అంటే ప్రతిపక్షాలపై దుమ్మెత్తిపోయడం కాదు

మొదటిపేజీ తరువాయి

గత అసెంబ్లీలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ మా ప్రభుత్వంలో తరుగు తీమయని చెప్పారని.. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలో జెట్టి రాజు అనే రైతు క్వింటాల్‌కు పది కిలోలు తరుగు తీస్తున్నారని ఆత్మహత్య చేసుకున్నాన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సోమ, మంగళవారాల్లో రైతులు ఆందోళన చేపట్టారన్నారు. తాలు, తరుగు పేరుతో రైతులకు అన్యాయం జరుగుతోందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో వేసిన తూకం కంటే మిల్లర్లు తక్కువ ధాన్యాన్ని చూపుతూ రైతులకు నష్టం కలిగిస్తున్నారన్నారు. కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం తరలించడానికి 3-4 రోజులు, మిల్లుల దగ్గర అన్‌లోడ్ చేయడానికి మరిన్ని రోజులు ఆలస్యం జరుగుతందని.. ఫలితంగా రైతులకు తీవ్ర నష్టం కలుగుతుందని ఆవేనద వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ ట్రక్ షీట్ విధానం అమలు చేస్తామని ప్రభుత్వం చెప్పినా ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. పండిన పంటను అమ్ముకోవడానికి రైతులు 10-10 రోజులు కొనుగోలు కేంద్రాల్లో వేచి చూడాల్సిన దుస్థితి ఎదురైందని.. ఈ ప్రభుత్వం మాటలు ఘనం చేతలు శూన్యం అంటూ విమర్శలు గుర్పించారు. కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు లేకపోవడం వల్ల రోజుల తరబడి ఎండలో వేచి చూడడం వల్ల రైతులు పిట్టల్లా రాలిపోతున్నారన్నారు. మే 13న మహబూబాబాద్ జిల్లా పోచంపల్లిలో గగులోతు కిషన్ మృతి చెందారని, 15న జగిత్యాల జిల్లా కథలాపూర్‌లో జలపతి రెడ్డి చనిపోయారని తెలిపారు. ఏప్రిల్ 21న మహబూబాబాద్ జిల్లా తొర్రూరు చెర్లపాలెంలో హనుమండ్ల ప్రేమలత మృతి, ఏప్రిల్ 22న నెల్లికుదురు మండలం మదనతుర్తిలో బిర్రు వెంకన్న, 26న సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ఆకునూరులో చింతకింది హనుమయ్య మృతి చెందారన్నారు. ధాన్యపు రాశులే సాక్షంగా.. కొనుగోలు కేంద్రాల్లోనే జరుగుతున్న ఈ రైతు మరణాలు ప్రభుత్వపు హత్యలేనన్నారు. ఇవి సహజ మరణాలు కావు, ముమ్మాటికీ కాంగ్రెస్ నిర్లక్ష్యంతో జరిగినవే హత్యలేనని ఆరోపించారు. దీనికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. అందాల పోటీల మీద పోలీస్ కమాండ్ కంట్రోల్, జూబ్లీహిల్స్ ప్యాలస్‌లో రివ్యూలు పెడుతున్నారని.. సెక్రటేరియట్ ముఖం కూడా ముఖ్యమంత్రి చూడడం లేదని విమర్శించారు. రైతు సమస్యలపై ఎందుకు ముఖ్యమంత్రి రివ్యూ పెట్టడం లేదని ప్రశ్నించారు. బ్రవరి నెలలో కట్టాల్సిన రైతు బీమా ప్రీమియం కట్టకపోవడం వల్ల చనిపోయిన రైతులకు రైతు బీమా అందడం లేదని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు వివిధ జిల్లాల్లో ధాన్యం కొనుగోలుపై రైతులు ఆందోళన చేస్తున్నారని తెలిపారు. నాగర్ కర్నూలు జిల్లా జటప్రోలులో అకాల వర్షానికి తడవడంతో రైతులు రాస్తారోకో చేశారని.. తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనాలని డిమాండ్ చేశారని హరీశ్‌రావు తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా జిల్లెల్ల గ్రామంలో సన్న వడ్ల కొనుగోలు లేకపోవడంతో రైతులు సిరిసిల్ల-సిద్దిపేట రహదారిపై ధర్నా చేశారని చెప్పారు. వనపర్తి పట్టణంలోని చిట్యాల మార్కెట్ యార్డు వద్ద వర్షాలకు వేలాది బస్తాల వరి, మొక్కజొన్న ధాన్యం తడిసిందని.. కాంటా జాప్యం, తరలింపు ఆలస్యాన్ని నిరసిస్తూ ఆందోళన చేపట్టారన్నారు. ఆదిలాబాద్ జిల్లా ఎర్వ చింతల్‌లో తూకంలో మోసాలపై పీఏసీఎస్ నిర్వాహకులను రైతులు ఘోరావ్ చేసి తక్షణ చర్యలకు డిమాండ్ చేశారని తెలిపారు. రైతులు ఎండకు ఎండి వానకు తడిచిపోతుంటే ఎందుకు ప్రభుత్వం మొద్దు నిద్రపోతున్నదని.. ప్యాలెస్‌లో అందాల పోటీ-లపై రివ్యూలా..రు మిమ్మల్ని నమ్మి ఓట్లు- వేసినా రైతులకు ఏమో మోసమా మండిపడ్డారు. వరంగల్ రైతు డిక్లరేషన్ లో ఇచ్చిన ఏ ఒక్క హామీ అయినా అమలు చేశారా? అంటూ నిలదీశారు. రైతు డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలకు రాహుల్ గాంధీ సాక్షియమన్నారు. రాహుల్ గాంధీ వరంగల్‌లో రైతులకు ఇచ్చిన హామీలపై ఏమని సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు అమలు చేయమని ముఖ్యమంత్రి అడిగితే ఢిల్లీకి వెళ్తే చెప్పులు ఎత్తుకెళ్లే వారిలా చూస్తున్నారని.. ఎవ్వడు నమ్మి అప్పు ఇవ్వట్లేదు అంటు-న్నారన్నారు. చివరికి పాకిస్తాన్‌ని నమ్మి అప్పు ఇస్తున్నారు కానీ రేవంత్ రెడ్డిని నమ్మి అప్పు ఇవ్వడం లేదన్నారు. ప్రతిపక్షం మీద బురదజల్లబోయి నువ్వు తీసుకున్న గోతిలో నువ్వేపడ్డావు అంటూ మండిపడ్డారు. ప్రభుత్వాన్ని నడపడం అంటే ప్రతిపక్షాలపై దుమ్మెత్తిపోసినంత సులువు కాదని.. ఇప్పటి-కై-నా ముఖ్యమంత్రి పాలనపై దృష్టి సారించి, రైతుల కష్టాలను తీర్చాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మంత్రులు, అధికారులు క్షేత్రస్థాయిలో తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులకు నష్టం జరగకుండా చూడాలని.. సీఎం అసెంబ్లీలో ఉపన్యాసాలు ఇచ్చుడు కాదని.. తరుగు, తాలు పేరు మీద ఐదు నుండి పది కిలోలు తరుగు తీస్తున్నారు కాబట్టి తరుగు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ త్వరలోనే కార్యాచరణ ప్రకటిస్తుందని హెచ్చరిస్తున్నామన్నారు.

## 18న గోశాల నిర్వాహకులు, గోపోషకుల సదస్సు

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో అన్ని గ్రామాల్లోని గోశాలల నిర్వాహకులు, గో పోషకులను ఈ సదస్సుకు సాదరంగా ఆహ్వానిస్తున్నామన్నారు. ప్రతి జిల్లా నుంచి గోశాలల నిర్వాహకులు 9052286688 నంబరుకు ఫోన్ చేసి పేర్లు ముందుగా రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. సుభాష్ పాలేకర్ పద్ధతిలో ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు ఉచితంగా ఆవులను పంపిణీ చేసే ఆలోచన ఉందని విజయ్ రామ్ తెలిపారు. పచ్చిగడ్డి, వరి గడ్డి కొరతతో పాటు వైద్యం, తాగునీరు కూడా గోశాలలకు పెను సమస్యలుగా మారాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

## హరీష్ రావుకు మంత్రి ఉత్తమ్ కౌంటర్

మొదటిపేజీ తరువాయి

**ధాన్యం రాశులు వదిలేసి.. అందాల రాశుల చుట్టూ..**

సీఎం రేవంత్ రెడ్డిపై హరీష్ రావు మరోసారి మండిపడ్డారు. ధాన్యం అమ్ముకోవడానికి రైతులు యుద్ధం చేస్తుంటే.. రేవంత్ మాత్రం అందాల పోటీల చుట్టూ తిరుగుతున్నారని విమర్శించారు. సీఎం రేవంత్ అందాల పోటీల్లో బిజీగా ఉన్నారంటూ సెటైర్లు వేశారు. సీఎం రేవంత్ ధాన్యం రాశులు వదిలేసి అందాల రాశుల చుట్లూ తిరుగుతున్నారని చమత్కరించారు. రైతు సమస్యలపై సమీక్ష చేయడానికి సీఎం రేవంత్‌కు టైమ్ లేదని, రైతు ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలేనని హరీష్ రావు వ్యాఖ్యానించారు.

**ఇందిరమ్మ ఇళ్లపై బీఆర్ఎస్ వ్యాఖ్యలకు కౌంటర్**

ఇందిరమ్మ ఇళ్లపై బీఆర్ఎస్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కౌంటరిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ లాగ కాదని, ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు ఇందిరమ్మ ఇండ్ల కోటా ఇస్తామన్నారు పొంగులేటి. ఇక ఏపీలో కలిసిన ప్రజల స్థానికతపై త్వరలో నిర్ణయం తీసుకుంటామన్నారు.

## చార్మినార్ వద్ద సుందరీమణుల సందడి

మొదటిపేజీ తరువాయి

నాలుగు గ్రూపులుగా విడిపోయి ఒక్కో గ్రూప్ రెండు షాప్ లలో షాపింగ్ చేసేలా ఏర్పాట్లు- చేశారు. అనంతరం చార్మినార్ నుంచి చౌమహల్లా ప్యాలెస్ వరకు హెరిటేజ్ వాక్ నిర్వహించారు. హెరిటేజ్ వాక్ కు అంతరాయం కలుగకుండా ట్రాఫిక్ డైవర్షన్ విధించారు. పహెల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో పాతబస్తీ వీధులన్నీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మదీనా, చార్మినార్, శాలిబండ, వొల్గా జంక్షన్, ఖిల్వత్ రోడ్లను పూర్తిగా క్లోజ్ చేశారు. ఇవాళ రాత్రి 11 వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంపై వరుస పోరాటాలకు సిద్ధం కావాలి: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

రైతు భరోసా చెల్లింపులు సక్రమంగా జరగకపోవడం, ధాన్యం కొనుగోళ్లలో చూపిస్తున్న నిర్లక్ష్యంపై, అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేలా పార్టీ కార్యాచరణ ఉండబోతోందన్నారు. నిరుద్యోగులకు మాట ఇచ్చినట్టుగా నోటిఫికేషన్లు ఇవ్వకపోవడంతో పాటు ఇటీవల వెలుగుచూసిన ఉద్యోగ నియామకాల్లో అవకతవకలపై సమగ్ర వ్యూహంతో ప్రజా ఉద్యమాలు ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర చరిత్రలోనే అత్యంత భారీ సభగా ఎల్కతుర్తి సభ నిలిచిపోతుందన్న కేటీఆర్.. విజయానికి కారణమైన ప్రతి కార్యకర్త, నేతకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర రాజకీయాలకు ఎప్పుడూ కేంద్ర బిందువు భారాస పార్టీయే అన్న ఆయన.. వరంగల్ సభ తర్వాత ప్రజలు, కార్యకర్తల్లో ఓ పాజిటివ్ ఎనర్జీ వచ్చిందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ అరాచకాలపై అలుపెరగని పోరాటం చేసే ఉత్సాహం కలిగిందని.. రాష్ట్ర ప్రజలకు ఏనాటికైనా భారాసనే శ్రీరామరక్ష అన్న సంగతి మరోమారు నిరూపితం అయిందని అన్నారు.

## మను ధర్మాన్ని ఆదివాసీలపై రుద్దేందుకు బీజేపీ ప్రయత్నం: మంత్రి సీతక్క

మొదటిపేజీ తరువాయి

కార్పోరేట్‌శక్తులకు వత్తాసు పలికే ప్రధాని మోదీ.. ఆదివాసులు నివాసముండే చోట రోడ్డు, ఇండ్ల స్థలాలకు పరిష్మన్లు ఇవ్వడం లేదన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం వల్లే తాను మూడు సార్లు ఎమ్మెల్యే గా, ఇప్పుడు మంత్రి పదవి కూడా వచ్చిందన్నారు.

చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలకు బి.ఆర్.అంబేద్కర్ ఒక మార్గం చూపారన్నారు. 'బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు రాజ్యాంగాన్ని మార్చాలని, పేద ప్రజల హక్కులను తొలగించే కుట్రలు చేశారు. దేశ ప్రజలు గుర్తించి పార్లమెంటు ఎన్నికల్లో రెండు పార్టీలకు సరియైన గుణపాఠం చెప్పారు. అంబేద్కర్ అందించిన హక్కులను కాపాడుకుంటూ,ఆర్థికంగా అన్ని రంగాల్లో ముందుకు సాగాలి. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల కోసం ఆలోచిస్తుంది' అని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి అన్నారు.

## అక్కివరం గ్రామంలో పైడితల్లమ్మ పండగ

డెంకాడ మండలంలోని అక్కివరం గ్రామంలో పైడితల్లమ్మ పండగ మంగళవారం ఘనంగా నిర్వహించారు. సిరిమానోత్సవానికి వేలాదిగా భక్తులు తరలి వచ్చారు. గ్రామంలో ఈ పండగ 120 ఏళ్ల తరువాత నిర్వహించడంతో పెద్ద ఎత్తున యాత్రికలు వచ్చారు. సుమారు కోటి రూపాయల వరకు పండగ నిమిత్తం ఖర్చు పెట్టారు. గత నెల 22వ తేదీ నుంచి పండగ ఏర్పాట్లు- చేశారు. ఈ నెల నాలుగవ తేదీన పలు సాంస్కృతిక కార్యక్రమాలతో మేల తాళాలు ఊరేగింపుగా గ్రామ పొలిమేరలో ఉన్న గుడి నుంచి అమ్మవారిని గ్రామంలోనికి తీసుకు వచ్చారు. అప్పటి నుంచి గ్రామస్తులందరూ పూజలు నిర్వహించారు. మంగళవారం సిరిమానోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహి ంచారు. సిరిమానును గ్రామానికి చెందిన పూజారి కంది వెంకటరమణ అధిరోహించాడు. ఈ సిరిమానును గ్రామంలో మూడుసార్లు తిప్పారు. గ్రామంలో 120 ఏళ్ల తర్వాత జరుగుతున్న పండగ కాబట్టి గ్రామస్తులు భారీగా బంధువులకు చెప్పుకొని ఒక్కొక్క ఇంటి నుంచి రెండు లక్షల నుంచి 5 లక్షల వరకు ఖర్చుపెట్టి పండగ ఘనంగా నిర్వహించారు. సిరిమానును ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, మాజీ ఎంపిపి కంది చంద్రశేఖర రావు, మాజీ జెడ్‌పిటిసి కంది సూర్యనా రాయణ, సర్పంచ్ కంది కిరణ్‌కుమార్ సందర్శించి మొక్కులు తీర్చుకున్నారు. స్థానిక ఎస్‌ఐ ఏ.సన్యాసి నాయుడు ఎటు-వంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు- చేశారు. పండగ సందర్భంగా గ్రామంలో డెంకాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు- చేశారు. అమ్మవారి సిరిమానును వైస్ ఎంపిపి పిన్నింటి తమ్మినాయుడు, పూసపాటిరేగ వైసిపి మండల అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు, వైసిపి నాయకులు బాలి సత్యనారాయణ, కంది త్రిమూర్తులు, జనసేన, వైసిపి, టిడిపికి చెందిన పలువురు నాయకులు సిరిమానును దర్శించుకున్నారు. వైభవంగా పైడితల్లమ్మ అనుపోత్సవం వేపాడ: మండలంలోని జగ్గయ్యపేట గ్రామంలో మంగళవారం గ్రామ దేవత పైడితల్లి అమ్మవారి అనుపోత్సవం వైభవంగా నిర్వహించారు. పండగ సందర్భంగా బండి ప్రభ, మహిళా కోలాటాలు, భారీ మందు గుండు కాల్పులతో కాంగో బ్యాండ్ మేళం డప్పు వాయిద్యాలతో అమ్మవారిని పురవీధుల్లో ఊరేగిం చారు. ఈ సందర్భంగా డాన్స్ బేబీ డాన్స్, జానపద నృత్య ప్రదర్శన ఏర్పాటు- చేశారు. ఈ పండగలో ఏ విధమైన అవంత రాలు జరగకుండా గ్రామ సర్పంచ్ వంటాకు రామయ్యమ్మ, ఉప సర్పంచ్ వంటాకు శ్రీను, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, కమిటీ- సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. వల్లంపూడి పోలీస్ స్టేషన్ సిబ్బంది బందోబస్తు ఏర్పాటు చేశారు.

# భూగర్భ నీటి మట్టం పెరగాలంటే ఇంకుడు గుంత ఏర్పాటు చేయాలి

**- కోలా రవీందర్ ముదిరాజ**

**కుత్బుల్లాపూర్ (మన వెలుగు) మే 13 :**
కుత్బుల్లాపూర్ సూరారం కాలనీ లో 20 సంవత్సరాల క్రితం తన ఇంటిలోని ఇంకుడు గుంతను పునః నిర్మాణం లో భాగంగా ఇసుక, కంకరతోనింపుతున్న రవీందర్ ముదిరాజ్

భవిష్యత్తులో వర్షపు నీరే జీవనాధారం కావున ఇంకుడు గుంత ఉంటేనే రిజిస్ట్రేషన్ చేసే విధంగా సంబంధిత శాఖకు ఆదేశాలు ఇవ్వండి లేఔట్ లు చేసేవారు తప్పనిసరిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేస్తేనే వారికి హెచ్ఎండిఏ అనుమతి ఇవ్వాలని సామాజిక,పర్యావరణ రక్షకుడు కోలా రవీందర్ ముదిరాజ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో 3000 అడుగులు వేసిన మూడు చుక్కల నీరు రాని పరిస్థితి కలుగుతుందని కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి ఉన్న చెరువుల పూడికలు తీసి లోతు పెంచాలని, ఇంకుడు గుంత ఉంటేనే మెట్రో వాటర్ వర్క్స్ శాఖ నీరు పంపే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలి,తదుపరి ప్రతి ఒక్కరు కూడా ఇంకుడు గుంత తీసే విధంగా అవగాహన కల్పించాలని రవీందర్ ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



ఇంట్లో ఇంకుడు గుంతలు పునరుద్ధరిస్తున్న పర్యావరణ ప్రేమికుడు సామాజిక కార్యకర్త కోలా రవీంద్ర ముదిరాజ్ తన ఇంట్లో 20 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన నూతనంగా కంకర ఇసుకతో పునః నిర్మాణం చేసి ఆదర్శనంగా నిలిచారు.. ఈ సందర్భంగా రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ నగరం అంతా సీసీ రోడ్లు మయం వర్షం పడితే భూమిలోకి నీరు పోయే పరిస్థితి లేదు కావున ఉన్న చెరువులు కొన్ని మాయమైన వున్నా చెరువులలో ప్లాస్టిక్ చేరి వర్షపు నీరు ఇంకాకుండా గిన్నెలా ఉన్నా చెరువులలో ఉన్న పూడికను తొలగించి లోతు చేసినట్లయితే భూగర్భ జలాలు పెరుగుతాయని,మరియు ఇళ్ల రిజిస్ట్రేషన్, ప్లాట్ల రిజిస్ట్రేషన్ కానీ ఇంకుడు గుంతలు ఉంటేనే రిజిస్ట్రేషన్ చేసే విధంగా ప్రభుత్వం ఉత్తర్వులను సవరించాలని నూతనంగా ప్లాటింగ్ చేసేవారు తప్పనిసరిగా ఇంకుడు గుంత ఉంటేనే లేవటకు హెచ్ఎండిఏ అనుమతి ఇవ్వాలని ఆయన అన్నారు.

సామజిక బాధ్యతగా ఇంకుడు గుంతలు నిర్మాణచేయాలి:
రవీందర్ ముదిరాజ్
ఇంకుడు గుంతల నిర్మాణ కార్యక్రమాన్ని వ్యక్తి గతంగానే కాకుండా సామాజిక పరంగా కూడా భారీ ఎత్తున చేపట్ట గలిగితే సరైన ప్రతి ఫలము పొందగలరని,.వర్షపునీటిని వృధాగా పోనీయకుండా ఎక్కడికక్కడ ఆ జలాలను ఇంకుడు గుంతల లోనికి చేర్చగలిగితే భూగర్భ జల మట్టం పెరగడానికి ఎంతగానో దోహదపడతాయని రవీందర్ ముదిరాజ్ అన్నారు.. ఆరుబయట, ఇళ్ల ప్రహరీ లోపల, బోర్ల చుట్టు పక్కల ఇంకుడు గుంటల నిర్మాణం చేపడితే భూగర్భ జలం పెరుగుతుంది. ఏటేటా తగ్గిపోతున్న భూగర్భ జలమట్టం వృద్ధికి ఇంకుడు గుంటలే శరణ్యం. వీటి నిర్మాణానికి చాలా తక్కువ ఖర్చు అవుతుంది. వీటిని నిర్మించి వృథా నీటిని వాటిలోకి పంపించడం ద్వారా ఆ ప్రాంతాల్లో భూగర్భ జలమట్టం పెంపొందించుకోవచ్చు. ఇంకుడు గుంటలు నిర్మించినందున ఆ చుట్టు ప్రక్కల పడిన వృధాగా పోయే వర్షపు నీరు ఆ గుంటలో చేరి భూగర్భ జల మట్టము పెరిగి ఇదివరకు ఎండిపోయిన గొట్టపు బావులు తిరిగి జలసిరితో నిండిన సందర్భాలు అనేకం ఉన్నాయని రవీందర్ ముదిరాజ్ కోరారు.

# మే 20న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేద్దాం

**- ( ఏఐటీయూసీ) మున్సిపల్ సంఘం యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎండి ఉస్మాన్**

**మెట్ పల్లి (మన వెలుగు) మే 13 :**
భారతదేశ వ్యాప్తంగా మే20తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని మంగళవారం మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ టి మోహన్ కి జగిత్యాల జిల్లా మున్సిపల్ సంఘం(ఏఐటీయూసీ) ప్రధాన కార్యదర్శి ఎండి ఉస్మాన్ సమ్మె నోటీస్ ఇవ్వడం అనంతరం వాల్ పోస్టర్లు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు 102 సంవత్సరాల నుండి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కార్మికుల హక్కులను రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలలో 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్లు తెచ్చి కార్మికుల హక్కులను కాల రాస్తున్నది కేంద్ర ప్రభుత్వం, కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలతో 47 కోట్ల మందికి నష్టం కలుగుతున్న సందర్భంలో భారతదేశంలో ఇప్పటికే 27 సార్లు సమ్మెలు చేసి 4 కోడ్లు అమలు కాకుండా ఆపడం జరిగింది. బిజెపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావడంతో మళ్లీ 4కోడ్లు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని అందులో భాగంగా దేశవ్యాప్తంగా మే 20న సార్వత్రిక సమ్మెను జయప్రదం చెయ్యాలన్నారు. కార్మికులందరూ మే 20 రోజు జరిగే ఒక రోజు దేశ వ్యాప్త సమ్మెలో కార్మికులందరూ పాల్గొనేందుకు సహకరించాలని కమిషనర్ ని కోరడం జరిగింది. శాంతియుతంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు అవకాశం లేకుండా సమ్మె చేస్తామని ముందస్తు సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బర్ల లక్ష్మణ్ మున్సిపల్ కార్మికులు ఏఐటీయూసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## మద్యం తాగి వాహనాలు నడిపిన 24మందికి జైలు శిక్ష,

**- డ్రంక్ అండ్ డ్రైవ్ 22మందికి జరిమాన**

**నిజామాబాద్ ప్రతినిధి (మనవెలుగు) మే 13 :**
స్పెషల్ జుడిషియల్ 2వ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జహాన్ నిజామాబాద్ డివిజన్ పరిధిలో అతిగా మద్యం తాగి వాహనాలు నడిపిన 24మందికి జైలు శిక్ష, 22మందికి జరిమాన విధించినట్లు ఏసీపీ ఎల్.రాజా వెంకట్ రెడ్డి తెలిపారు. నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య ఆదేశాల మేరకు నిజామాబాద్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలో వాహనాదారులు మద్యం తాగి వాహనాలునడుపడం వలన 46 మందికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహించామని తెలిపారు. మంగళవారం నిజామాబాద్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ పరిధిలలో పలు పోలీస్ స్టేషన్ల వారిగా పట్టుబడిన వారికి సంబంధింత పోలీస్ స్టేషన్ అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించి, వారిని కోర్టులో హాజరు పరిచామని తెలిపారు. వారికి స్పెషల్ జుడిషియల్ 2వ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జహాన్ శిక్ష విధించారు.



# యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలి

**- ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసన సభ్యులు డాక్టర్ జాటోత్ రామ చంద్రు నాయక్**

**మహబూబాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 13 :**
యువత వారి భవిష్యత్తు మరియు దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల పై ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ చేపట్టనున్న కార్యక్రమం అభినందనీయమని ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసన సభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు.
మంగళవారం బయ్యారం మండలం లక్ష్మీ నరసింహపురం గ్రామంలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మానుకోట జిల్లా వ్యాప్తంగా చేపట్టనున్న మాదకద్రవ్యాలు, గుట్కా వ్యతిరేక కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ అద్వైత్ సింగ్ మరియు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ సుధీర్ రాంనాథ్ కేకన్ తో కలిసి ఆవిష్కరించి జిల్లా వ్యాప్త కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ఈ సందర్భంగా డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు బానిసలై భౌతికంగా మానసికంగా క్షీణించి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఇది ఒక సామాజిక సమస్యగా దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మరియు జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల



బానిసత్వంతో నేర ప్రవృత్తి పెరిగిపోవడంతో పాటు, చదువు ఉద్యోగం లాంటి లక్ష్యాలకు దూరమవుతున్నారని, మాదకద్రవ్యాల నిలువ, సరఫరా, రవాణా ప్రక్రియలో ఎవరైతే భాగస్వాములు అవుతారో వారికి కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. మాదకద్రవ్యాలు మత్తుపదార్థాల వ్యతిరేక సదస్సుల నిర్వహణలో ప్రభుత్వ సహకారం తప్పనిసరిగా ఉంటుందని మన జిల్లాను డ్రగ్స్ మరియు గుట్కారహిత జిల్లాగా మార్చుడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో మానుకోట శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్, జిల్లా వ్యాప్త కార్యక్రమ రూపకర్త డాక్టర్ పరికిపండ్ల అశోక్, డిఎస్పి తిరుపతిరావు, భారతి చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ ఆడెపు రాజేంద్రప్రసాద్ , ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనం నడిపితే జరిమానా జైలు

**- మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో ఒకరికి నాలుగు రోజులు జైలు శిక్ష**

**జగిత్యాల (మన వెలుగు) మే 13 :**
జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేష్ తమ సిబ్బందితో కలిసి నిన్న రాత్రి గోవింద పల్లె చౌరస్తాలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్న సమయంలో బసంత్ ఠాకూర్ , తండ్రి: బల్ సింగ్ వయస్సు: (29)బస్తర్ ,ఛత్తీస్గఢ్ అను వ్యక్తి 550ఎమ్ఎల్,100 ఎమ్ఎల్ ఆల్కహాల్ స్థాయి ద్వారా పట్టుబడగా అతని పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ జి. కరుణాకర్ గారి ముందు హాజరుపరుచగ అతనికి నాలుగు రోజులు జైలు శిక్ష విధించడం జరిగింది. ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ..మద్యం సేవించి వాహనాలు నడపడం వలన వారు ప్రమాదాలను ఎదుర్కొనడమే కాకుండా ఇతరుల ప్రాణాలకు హాని కలిగిం చడం జరుగుతుంది, కావున దీనిని తీవ్రంగా పరిగణిస్తూ అందరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనాలు నడపాలని సూచించారు.

## మద్యం మత్తులో కారు నడిపి ఇద్దరి మృతికి కారణమైన వ్యక్తిపై నాన్ బెయిలేబుల్ కేసు నమోదు

**జగిత్యాల (మన వెలుగు) మే 13 :**
మద్యం మత్తులో కారు నడిపి ఇద్దరి మృతికి కారణమైన వ్యక్తిపై నాన్ బెయిలబుల్ సెక్షన్ 105 బిఎన్ఎస్ (ఓల్డ్ సెక్షన్ - 304 పార్ట్-2 ఐపిసి) క్రింద కేసు నమోదు చేయడం జరిగిందని జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ తెలిపారు. ఈ నేరానికి గరిష్టంగా జీవిత ఖైదు శిక్ష విధించడం జరుగుతుందని. ఎవరైనా ఒక వ్యక్తి తాగి వాహనం నడపడం వలన ప్రమాదం జరుగుతుంది అని తెలిసి కూడా మద్యం మత్తులో వాహనం నడిపి రోడ్డు ప్రమాదాలు చేస్తే ఈ సెక్షన్ కింద కేసు నమోదు చేసి జైలుకు పంపించడం జరిగింది.




# ధాన్యం సేకరణలో జాప్యానికి తావులేకుండా పకడ్బందీ చర్యలు

**- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**
**- కేంద్రాల వద్ద అధికారులు అందుబాటులో ఉంటూ పర్యవేక్షణ జరపాలని ఆదేశం**
**- ఉప్లూర్, తిమ్మాపూర్, ధోబీఘాట్ ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 13 :**
కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యం సేకరణలో జాప్యానికి తావులేకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తయ్యేందుకు గాను సంబంధిత అధికారులు కేంద్రాల వద్ద క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ ధాన్యం సేకరణను నిశితంగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఆర్మూర్ మండల కేంద్రంలోని ధోబీఘాట్, కమ్మర్ పల్లి మండలం ఉప్లూర్, మోర్తాడ్ మండలం తిమ్మాపూర్ లలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ మంగళవారం సందర్శించారు. రైతులు తరలించిన ధాన్యం నిల్వలను పరిశీలించారు. రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వలు, మిల్లులకు తరలించిన ధాన్యం గురించి నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి,



కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? ధాన్యం అమ్మకాల వివరాలతో కూడిన రసీదులు అందిస్తున్నారా అని ఆరా తీశారు. ధోబీఘాట్ వద్ద గల కేంద్రంలో ధాన్యం కొనుగోళ్లలో ఒకింత జాప్యం జరుగుతోందని రైతులు కలెక్టర్ దృష్టికి తేగా, కేంద్రం నిర్వాహకుల తీరుపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అన్ని సదుపాయాలు సమకూరుస్తున్నప్పటికీ ధాన్యం సేకరణలో ఎందుకు జాప్యం జరుగుతోందని నిలదీశారు. కొనుగోళ్లలో నిర్లక్ష్యానికి తావిచ్చే సొసైటీలకు వచ్చే సీజన్ లో కేంద్రాలను కేటాయించకూడదని కలెక్టర్ పౌర సరఫరాల శాఖ అధికారులకు సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు ఇబ్బందులు పడకూడదని, కేంద్రాలకు ధాన్యం తెచ్చిన వెంటనే నాణ్యాతా ప్రమాణాలను పరిశీలించి తూకం జరిపించాలని నిర్వాహకులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యం వెంటదివెంట నిర్దేశిత మిల్లులకు తరలించాలని, లారీలు, హమాలీల కొరత తలెత్తకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మిల్లుల వద్ద మిల్లర్లు



సకాలంలో ధాన్యం నిల్వలను దిగుమతి చేసుకునేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలన్నారు. సూపర్ అమాన్ రకం ధాన్యం దిగుమతి చేసుకునేందుకు పలువురు మిల్లర్లు విముఖత ప్రదర్శిస్తున్నారని కేంద్రాల నిర్వాహకులు తెలుపగా, మిల్లర్లతో సమావేశమై ఇబ్బందులు లేకుండా చూస్తామని కలెక్టర్ అన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహిస్తూ దాదాపుగా తుది దశకు చేర్చారని, ఇదే స్ఫూర్తితో పని చేస్తూ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ జరపాలని హితవు పలికారు. ఆలస్యంగా పంట దిగుబడులు చేతికి అందిన అన్ని ప్రాంతాలలో కొనుగోలు కేంద్రాలను అందుబాటులో ఉంచడం జరిగిందని, పంట విక్రయం విషయంలో రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని కలెక్టర్ భరోసా కల్పించారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి, డీసీఓ శ్రీనివాస్, డీపీఎం సాయిలు తదితరులు ఉన్నారు.

# సమ్మె నోటీసు అందజేసినలికేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 13 :**
ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ ( టి యు సి ఐ ) ఆధ్వర్యంలో ఈనెల 20న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మె నోటీసును డీఈఓ కార్యాలయంలో ఏడీ నాగజ్యోతికి అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, కనీస వేతనాల అమలు కోసం, వ్యతిరేకంగా పనిగంటల పెంపుదలకు వ్యతిరేకంగా జాతీయ కార్మిక సంఘాలు ఈనెల 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చా యన్నారు. ఈ సమ్మెలో కేజీబీవీ, మోడల్ స్కూల్ నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొంటారన్నారు. ఉద్యోగ, ఆరోగ్య భద్రత కల్పించాలని, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుమలత, నాయకురాలు రాధా, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- నూతన 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రముల శంఖుస్థాపన**

**- గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర సంక్షేమాన్ని అప్పుల ఊబిలోకి నెట్టింది**

**- ప్రభుత్వ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుంది**

**- మహబూబాబాద్ జిల్లా పర్యటనలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

**మహబూబాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 13 :** మహబూబాబాద్ జిల్లాలో మంగళవారం ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు,మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం,లక్ష్మీనర్సింహపురం గ్రామంలో నూతన 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రముల శంఖుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పాల్గొని మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ , ప్రభుత్వ విప్ డా రామచంద్రనాయక్, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ జిల్లా



కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ లతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు పోతుందని గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని ఆర్థికంగా అధోగతి పాలు చేసినప్పటికీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో గత చరిత్రలో ఏనాడు లేని విధంగా కేవలం రైతు 2 లక్షల రూపాయల రుణమాఫీ కి మాత్రమే ఇరవై ఒక్క వేల కోట్ల రూపాయలు వెచ్చించామని, మహిళా సంఘాలకు రుణమాఫీకి, నూతన మహిళా రుణాలకు పదివేల కోట్ల రూపాయలు వెచ్చించామని కేవలం ఈ రెండు పథకాలకే 31 వేల కోట్ల రూపాయలు దాదాపుగా ఖర్చు చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వం అనేది తెలంగాణ రాష్ట్రంలో అని చెప్పి అన్నారు.అంతేకాకుండా రైతులకు సన్నబియానికి క్వింటాలకు 500 రూపాయల బోనస్తులు చెల్లిస్తున్నామని,2 వందల యూనిట్ల విద్యుత్తు ఉచితంగా ఇస్తూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తూ ఈ రాష్ట్రంలో పథకాలను ముందుకు తీసుకెళు తున్నామన్నారు గత ప్రభుత్వం ఒక్క పేదవాడికి కూడా ఇల్లు ఇవ్వలేదని ఇంటి స్థలమే లేదని



నియోజకవర్గానికి 3500 ఇల్లు మంజూరి చేశారు.గత బీ.ఆర్.ఎస్ ప్రభుత్వం రాష్ట్ర సంక్షేమాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందన్నారు.విద్యా, వైద్య రంగాలకు పెద్ద పీట వేస్తున్నాం నిరుద్యోగ యువతకు ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే 50 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను ఇచ్చాం. రాజీవ్ యువ వికాస్ పేరుతో త్వరలోనే ప్రతీ నిరుద్యోగికి ఉపాధి కల్పించేం దుకు లోన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు.కచ్చితంగా ఇచ్చిన మాట ప్రకారం రైతుని రాజును చేశాం రుణమాఫీని సక్రమంగా అమలు చేశాం, రైతు బంధు ఇచ్చాం. వర్షాకాలం లో సన్నాలకి బోనస్ ఇచ్చాం యాసంగిలో కూడా ఇస్తామ న్నారు.గత బీ.ఆర్.ఎస్ ప్రభుత్వం చేసిన 8 లక్షల 19 వేల కోట్ల రూపాయలకు మన ప్రభుత్వం ప్రతీ నెల రూ.6500 కోట్లు అస్సలు, మిత్తి కడుతూ వస్తున్నామని పేదవాడికి ఏది ముందు అవసరమో అది ఇస్తున్నాం పదిహేను, పదహారు నెలల నుంచి ఏ విధమైన పాలనను మన ప్రభుత్వం అందిస్తుందో రాబోయే మూడున్నర సంవత్సరాల్లో కూడా సీఎం రేవంత్ రెడ్డి, నేతృత్వంలో సుపరిపాలన అందిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పట్టణ, మండల నాయకులు,గ్రామ నాయకులు,కార్యకర్తలు తదిపరులు పాల్గొన్నారు

## ఎన్డీపీఎస్ స్పెషల్ డ్రైవ్

**- గంజాయి విక్రయిస్తున్న పలువురిపై కేసు నమోదు**



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 13 :** గంజాయి విక్రయిస్తున్న పలువురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. ఎన్డీపీఎస్ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా సోమవారం రాత్రి ఎన్ ఫోర్స్ మెంట్ విభాగం నిర్వహించిన తనిఖీల్లో వేల్పూర్ గ్రామంలో గంజాయి విక్రయిస్తున్న యాళ్ల రిశ్వంత్ ను అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి 750 గ్రా. గంజాయిని, బైకు, సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆర్మూర్ పట్టణంలో సోదాలు నిర్వహించి షేక్ సమీర్, షేక్ కలీం అనే వ్యక్తుల నుంచి 2.3 కిలోల గంజాయిని, రెండు బైకులు, సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేయడం జరిగింది. మొత్తం మూడు కేసులు నమోదు చేసి ముగ్గురు వ్యక్తులు వ్యక్తుల నుండి 3.050 కిలో గంజాయిని,3 బైకులు,3 ఫోన్లు, స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో సీఐ వెంకటేష్, ఎస్సై నరసింహా చారి, సిబ్బంది భూమన్న, గంగారం, విష్ణు, సాయి కుమార్ పాల్గొన్నారు.

## కాళేశ్వరంలో జరిగే సరస్వతి నది పుష్కరాలకు ప్రత్యేకత బస్సులు

**- నిజామాబాద్ రీజినల్ మేనేజర్ జ్యోష్న**



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 13** కాళేశ్వరంలో జరిగే సరస్వతి నది పుష్కరాలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు నిజామాబాద్ రీజియన్ మేనేజర్ జ్యోష్న తెలిపారు. ఈ పుష్కరాలు ఈనెల 15 నుంచి 26వరకు జరుగుతాయని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం డిపాజిట్ లేకుండా ముందస్తుగా బుక్ చేసుకోవచ్చని తెలిపారు. బుకింగ్ కోసం ఆర్మూర్ : 7382843133, బోధన్ : 9849500725, నిజామాబాద్ : 9959226022, బాన్సువాడ 9491105706, కామారెడ్డి : 7382843747, నంబర్లును సంప్రదించాలని కోరారు.

## ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు

**- కరీంనగర్ రూరల్ సిఐ ఏ నిరంజన్ రెడ్డి**

**కరీంనగర్ (మన వెలుగు) మే 13 :** ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ రూరల్ సిఐ ఏ నిరంజన్ రెడ్డి అన్నారు.మంగళవారం కరీంనగర్ రూరల్ సిఐ ఏ నిరంజన్ రెడ్డి కొత్తపల్లి ఎస్ఐ ఎస్ సామామూర్తి లు ఇసుక అక్రమ రవాణా– చట్టపరమైన చర్యలు అంశంపై ఎలగందల్ గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి ఉన్న రీచ్, క్వారీల నుండి ఇళ్ళు,ఇతరత్రా నిర్మాణాలకు ఇసుక ను కొనుగోలు చేయాలని సూచించారు. మానేరు పరివాహక ప్రాంతాల నుండి అక్రమంగా తరలించ బడుతున్న ఇసుకను కొనుగోలు చేయవద్దని చెప్పారు. అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేసే వారికి సంబంధించిన వివరాలను గత 10 సంవత్సరాల క్రితం నుండి పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు. అనుమతి లేని ప్రాంతాల నుండి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న వారి నుండి కొనుగోలు చేసి ఇల్లు నిర్మిస్తున్న యజమానులు, బిల్డర్లపై కూడా కేసులు నమోదు చేసే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఇసుక అక్రమ రవాణా ద్వారా ప్రభుత్వం కోట్లాది రూపాయలను నష్టపోతున్నదని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా ద్వారా ప్రభుత్వ భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని, భవిష్యత్తు తరాలకు తాగునీరు లభించని దుస్థితి ఏర్పడుతుందని



చెప్పారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడటం సరైనది కాదని సూచించారు. ఇసుక అక్రమ రవాణాకు సంబంధించిన కేసులు నమోదు అయినట్లయితే ట్రాక్టర్లు, టిప్పర్లు లారీల లాంటి వాహనాలు సీజ్ కావడంతో పాటు యజమానులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని చెప్పారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడి సంవత్సరాల తరబడి కేసులపై తిరుగుతూ ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా తమపై ఆధారపడిన కుటుంబ సభ్యులు ఇబ్బందులు ఎదుర్కొంటారనే విషయాన్ని గుర్తించాలని సూచించారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే వారి పిల్లలపై కేసుల ప్రభావం పడుతుందని, ఈ ప్రభావంతో తమ పిల్లలు చెడు నడత నడిచే ప్రమాదం ఉందని ఇసుక అక్రమ రవాణా దారులు గుర్తించాలని సూచించారు.ఈ కార్య క్రమంలో గ్రామస్తులతో పాటుగా గతంలో కేసులు నమోదైన యజమానులు, అనుమానితులు,గ్రామస్థులు దాదాపు 100 మంది పాల్గొన్నారు.

## యువతను పౌర రక్షణ వాలంటీర్లుగా నమోదు చేసుకోవాలని మై భారత్ ఆహ్వానిస్తోంది

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 13 :** భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ, మై భారత్ సివిల్ డిఫెన్స్ వాలంటీర్లుగా నమోదు చేసుకోవడానికి దేశవ్యాప్తంగా ఉత్సాహం కలిగిన యువతను సమీకరిస్తోంది. ముఖ్యంగా అత్యవసర పరిస్థితులు మరియు సంక్షోభ సమయాల్లో జాతీయ ప్రయోజనంలో కీలక పాత్రలు పోషించడానికి యువ పౌరులను శక్తివంతం చేయడానికి ఈ దేశవ్యాప్త పిలుపు ఒక సమిష్టి ప్రయత్నంలో భాగం.ప్రకృతి వైపరీత్యాలు, ప్రమాదాలు, ప్రజా అత్యవసర పరిస్థితులు మరియు ఇతర ఊహించని పరిస్థితులలో పౌర పరిపాలనను పూర్తి చేయగల బాగా శిక్షణ పొందిన, ప్రతిస్పందించే మరియు స్థితిస్థాపక స్వచ్ఛంద దళాన్ని నిర్మించడం ఈ ఉద్దేశం యొక్క ముఖ్య లక్ష్యం.ప్రస్తుత పరిస్థితులు ఉద్భవిస్తున్న భద్రతా సమస్యల దృష్ట్యా, బలమైన, కమ్యూనిటీ ఆధారిత ప్రతిస్పందన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయవలసిన అవసరం పెరుగుతున్నది. విస్తృత శ్రేణి సేవల ద్వారా స్థానిక అధికారులకు మద్దతు ఇవ్వడం ద్వారా పౌర రక్షణ వాలంటీర్లు ఈ విషయంలో కీలక పాత్ర పోషిస్తారు. వీటిలో రెస్క్యూ మరియు తరలింపు కార్యకలాపాలు, ప్రథమ చికిత్స మరియు అత్యవసర సంరక్షణ, ట్రాఫిక్ నిర్వహణ, జనసమూహ నియంత్రణ, ప్రజా భద్రత మరియు విపత్తు ప్రతిస్పందన మరియు పునరావాస ప్రయత్నాలలో సహాయం చేయడం ఉన్నాయి. సన్నద్ధమైన శిక్షణ పొందిన పౌర దళం యొక్క ప్రాముఖ్యత గతంలో కంటే ఎక్కువగా ఉంది మరియు ఈ జాతీయ లక్ష్యానికి తోడ్పడటానికి మై భారత్ కట్టుబడి ఉంది.కాబట్టి, మై భారత్, దాని అనుబంధ యువ స్వచ్ఛంద సేవకుల నెట్‌వర్క్‌కు అన్ని ఇతర ఉత్సాహభరితమైన యువ పౌరులకు ముందుకు వచ్చి మై భారత్ సివిల్ డిఫెన్స్ వాలంటీర్లుగా నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తుంది.ఇప్పటికే ఉన్న మై భారత్ వాలంటీర్లు మరియు ఈ హోదాలో దేశానికి సేవ చేయాలనుకునే కొత్త వ్యక్తులు ఇద్దరూ చేరడానికి ఆహ్వానిస్తున్నది. ఈ స్వచ్ఛంద సేవ యువతలో బలమైన పౌర బాధ్యత మరియు క్రమశిక్షణను పెంపొందించడమే కాకుండా, క్లిష్టమైన పరిస్థితుల్లో వేగంగా పనిచేయడానికి ఆచరణాత్మకమైన ప్రాణాలను రక్షించే నైపుణ్యాలు శిక్షణను కూడా వారికి అందిస్తుంది.రిజిస్ట్రేషన్ ప్రక్రియ సరళమైనది మరియు అధికారిక మై భారత్ పోర్టల్ ద్వారా అందుబాటులో ఉంటుంది: https://mybharat.gov.in. ఆసక్తిగల యువత/ప్రజలందరినీ ఈ జాతీయ లక్ష్యం కోసం సమీకరించాలని యువతకు ఇది ఒక స్పష్టమైన పిలుపు. మరిన్ని వివరాల కోసం, దయచేసి సంప్రదించండి శైలి బెల్లాల్,జిల్లా యువజన అధికారిని ,మేరా యువ భారత్ కార్యాలయం, సుభాష్ నగర్ నిజామాబాద్ నందు సంప్రదించాలని తెలిపారు.

## లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే టిఆర్ఆర్

**మాజీ సర్పంచ్ కమ్లి భాయ్ పెంటయ్య**



పూడూరు మండలం రాకంచెర్ల గ్రామంలోని శ్రీ తిరుమలనాథ స్వామి దేవస్థానములో శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్స వాల్లో భాగంగా శ్రీ యోగానంద లక్ష్మి నరసింహా స్వామిని స్థానిక నాయకులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన పరిగి ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కమ్లి బాయ్ పెంటయ్య, సతీష్ రెడ్డి,చన్ గోముల్ ఎస్సై మధుసూదన్ రెడ్డి, మండల అధ్యక్షులు సురేందర్ ముదిరాజ్, నరసింహారెడ్డి ,భాస్కర్ రాజు ,తదితరులు పాల్గొన్నారు.

## పాకిస్తాన్ దేశస్తులను భారతదేశం నుంచి బహిష్కరించాలి




పరిగి పరిసర ప్రాంతాలలో పరిగి పట్టణంలో పాకిస్తాన్ అక్రమ వలసదారులుగా ఉండి శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉంది కనుక వెంటనే వారిని గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా వర్తక వాణిజ్యపరమైన షాపులకు సంబంధించినటువంటి పేర్లను పెట్టుకుని దర్జాగా వ్యాపారాలు చేసినటువంటి వారిని తొలగించా లని కోరుతూ పరిగి ఎమ్మార్వో కార్యాలయంలో, పోలీస్ స్టేషన్, మున్సిపల్ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మెమోరండం ఇవ్వడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ...పరిగి పరిసర ప్రాంతాలలో పట్టణములో పాకిస్తాన్ అక్రమ వలసదారులు గా ఉండి శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉంది గనుక వెంటనే వారిని గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకో వాలని అదేవిదంగా వర్తక వాణిజ్య పరమైన షాపులకు పాకిస్తాన్ కు సంబంధించినటువంటి పేర్లను పెట్టుకుని దర్జాగా వ్యాపారాలు చేస్తున్నటువంటి పాకిస్తాన్ వ్యక్తులకు నోటీసులు ఇచ్చి అట్టి పేర్లను తొలగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రామచందర్ ,జిల్లా కార్యదర్శి పెంటయ్య గుప్తా, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి అనసూయ, పరిగి పట్టణ అధ్యక్షులు బాలకృష్ణ రెడ్డి, వార్ల ఆంజనేయులు, పట్టణ కార్యదర్శి నరసింహులు,బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరిగిలో ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్

**పరిగి:ఎస్ఐ సంతోష్ కుమార్**

మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్ హెచ్చరించారు. మంగళవారం జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు పరిగి పట్టణంలోని కోర్టు చౌరస్తా వద్ద ఎస్ఐ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ముమ్మరంగా పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో ముగ్గురు పట్టుబడినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ సంతోష్ కుమార్ మాట్లాడుతూ..మద్యం సేవించి వాహనాలు నడపకూడ దన్నారు. అతివేగం ప్రమాదక రమని,విద్యార్థులకు వాహనాలు ఇవ్వకూడదని తెలిపారు.ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్, కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా వాడాలి అని అన్నారు.రోడ్డు భద్రత నియమ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలనీ తెలిపారు.ఈకార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ప్రవీణ్ కుమార్, పోలీస్ సిబ్బంది దయాకర్ రెడ్డి,శివ కుమార్,యాదోజి ,హొంగార్డ్స్ లింగం,వెంకటేష్ పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాలను విస్తరింప చేయాలి

**- సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి**



**మహబూబాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 13 :** క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాలను విస్తరింప చేయడానికి ప్రజలకు అందుబాటులో ఉండి పోరాటాలు నిర్వహించాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.సిపిఐ కురవి గ్రామ శాఖ 9వ మహాసభ పార్టీ కార్యాలయంలో జరగగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరుతో వామపక్ష భావజాలాన్ని తుడిచి పెట్టాలని దుష్ట పన్నాగం మావోయిస్టులపై మిలట్రీ దాడులు చేయడాన్ని వెంటనే ఆపాలని, శాంతి భద్రతల సమస్యగా కాకుండా సామాజిక ఆర్థిక సమస్యగా భావించి చర్చల ద్వారానే మావోయిస్టుల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.అయ్యగారి పల్లి లో ఈనెల 15న జరిగే సిపిఐ కొరవి మండల తొమ్మిదవ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.కురవి గ్రామ శాఖ కార్యదర్శిగా తురక రమేష్ మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికకాగా సహాయ కార్యదర్శిగా కొనతం మహేష్ 9 మంది కమిటీ సభ్యులతో ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న బుడమ వెంకన్న ,దూది కట్ల సారయ్య, కొనతం సత్యం,

# కాలేజీ డేస్‌లోనే మహేశ్ బాబు తెలుసు: త్రిష



కాలేజ్ డేస్ నుండే మహేష్ బాబుతో త్రిష పరిచయయముందంట. సూపర్ స్టార్ మహేష్ బాబు, త్రిష జోడీ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ జోడికి మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ కూడా ఉంటుంది. వీరిద్దరు అతడు సినిమాలో నటించగా, అప్పట్లో ఎంత పెద్ద విజయం సాధించిందో అందరికీ తెలిసిన విషయమే. ఇప్పటికి కూడా ఈ సినిమా టీవీలో వేస్తే చాలు ఎంతోమంది చూస్తూ ఉంటారు. ఒక రకంగా టీవీలో బ్లాక్ బస్టర్ సినిమా ఏది అంటే అతడు అనే అంటారు అందరూ. మహేష్ బాబు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబోలో వచ్చిన ఈ సినిమా థియేటర్స్ లో పెద్దగా ఆకట్టుకోలేకపోయిన బుల్లి తెరపై మాత్రం మంచి విజయం సాధించింది. ముఖ్యంగా ఈ చిత్రంలో త్రిష, మహేష్ మధ్య సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. బావ ప్రేమకోసం ఎదురుచూసే పల్లెటూరి అమ్మాయిగా త్రిష పాత్రలో ఒదిగిపోయింది. ఇక మహేష్ బాబు కూడా కాస్త యాటిట్యూడ్ ప్రదర్శిస్తూ సీరియస్‌గా చాలా అద్భుతంగా నటించారు. వారిద్దరి పాత్రలకి ప్రేక్షకులు ఇట్టే కనెక్ట్ అయ్యారు. అతడు తర్వాత త్రిష మహేష్ బాబు కలిసి సైనికుడు సినిమా చేశారు. కానీ ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. ఆ తర్వాత త్రిష, మహేష్ బాబు కలిసి నటించలేదు. ఇదిలా ఉంటే ఓ ఇంటర్వ్యూలో మహేష్ బాబు గురించి త్రిష ఆసక్తికర కామెంట్స్ చేసింది. మహేష్ బాబు తన ఫేవరెట్ హీరోల్లో ఒకరు అని చెప్పిన ఈ ముద్దుగుమ్మ .. మహేష్ బాబు సెట్ లో చాలా సరదాగా ఉంటాడని, చాలా హార్డ్ వర్క్ చేస్తాడు అని పేర్కొంది.. ఎంత పెద్ద స్టార్ హీరో అయినా కూడా అందరిని చాలా గౌరవిస్తాడు. అసలు కారవాన్ లోకి కూడా వెళ్లడు. తన షూటింగ్ అయిపోయినా కూడా .. మానిటర్ దగ్గర కూర్చొని ప్రతి ఒక్కటి గమనిస్తూ ఉంటారు.. చాలా మందికి తెలియని విషయం ఏంటంటే మహేష్ బాబు నాకు చాలా కాలం నుంచి తెలుసు. మేము ఇద్దరం కాలేజ్ డేస్‌లో చెన్నైలో ఉన్నాము. మా ఇద్దరికి మ్యూచువల్ ఫ్రెండ్స్ ఉండేవారు. వారి వల్ల మహేష్ తో పరిచయం ఏర్పడింది. ఆ టైం లో మేము యాక్టర్స్ అవుతామని ఊహించలేదు. అప్పుడు హాయ్, బాయ్ ఫ్రెండ్షిప్ మాత్రమే ఉండేది అని త్రిష పేర్కొంది. ఇక ఈ అమ్మడు చాలా రోజుల తర్వాత తెలుగులో చిరంజీవితో విశ్వంభర చేస్తుంది.

# నిర్మాణం పూర్తి చేసుకుంటున్న కూలీ



ముందు అనుకున్న స్టోరీ వేరన్న లోకేశ్ కనగరాజు రజనీకాంత్ కథానాయకుడిగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'కూలీ' . నాగార్జున, ఉపేంద్ర, సౌబిన్ షాహిర్, సత్యరాజ్, శ్రుతిహాసన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. దాదాపు చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుపుకొంటోంది. ఈ క్రమంలో దర్శకుడు లోకేశ్ కనగరాజ్ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. రజనీకాంత్‌కు తొలుత వేరే కథ చెప్పానని, అది ఆయనకు నచ్చినా అనుకోని కారణాలతో ఈ కథను పక్కన పెట్టినట్లు- తెలిపారు.రజనీకాంత్ సర్‌తో సినిమా చేయాలనుకున్నప్పుడు ఆయన్ను కలిసి ఒక కథ చెప్పాను. అయితే, అది కార్యరూపం దాల్చలేదు. దాదాపు రెండు నెలలకు పైగా ఆ స్క్రిప్ట్‌పై వర్క్ చేశాం. ఆ కథ, దాని నేపథ్యం రజనీ సర్‌కు బాగా నచ్చాయి. రెండు నెలల తర్వాత మళ్లీ ఆయన్ను కలిసినప్పుడు 'ఈ కథ వద్దు. మరొక స్టోరీ చేద్దాం' అని అన్నాను. అదే 'కూలీ'. రజనీ సర్‌కు ఆ స్టోరీ నచ్చినా నేను చేయకపోవడానికి ఒక కారణం ఉంది. నేను అనుకున్న పాయింట్ ఒక చోట పూర్తిగా డౌన్ అయిపోయినట్లు- అనిపించింది. దీంతో ఆ ప్రాజెక్ట్‌పై ఆసక్తి సన్నగిల్లిపోయింది. భవిష్యత్‌లో ఎప్పుడైనా కొత్త ఆలోచన వస్తే, ఆ కథను అందుకు అనుగుణంగా ముందుకు తీసుకెళ్తా. అంతేకానీ, అదే కథను పట్టుకుని రజనీ సర్ విలువైన సమయాన్ని వృథా చేయటం నాకు ఇష్టం లేదని లోకేశ్ కనగరాజ్ చెప్పుకొచ్చారు. ఇక 'కూలీ' విషయానికొస్తే భారీ బడ్జెట్, భారీ తారాగణంతో లోకేశ్ దీన్ని తీర్చిదిద్దారు. ఐటమ్ సాంగ్‌లో పూజా హెగ్డే ఆడి పాడింది. ఆమిర్‌ఖాన్ కూడా అతిథి పాత్రలో తళుక్కున మెరవనున్నారు. ఆగస్టు 14న తమిళ, తెలుగు, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో 'కూలీ'ని విడుదల చేయనున్నారు. ఐమ్యాక్స్ ఫార్మాట్‌లోనూ ఈ మూవీ తీసుకొస్తున్నారు. రజనీకాంత్ ఇందులో కూలీ నెంబర్ 1421గా దేవా పాత్రలో సందడి చేయనున్నారు. అనిరుధ్ స్వరాలు సమకూరుస్తున్న ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ నిర్మిస్తోంది.

# సైనికుల మాతృమూర్తులకు కంటిమీద కునుకుండదు: అలియాభట్



పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, పాక్ రెచ్చగొట్టే చర్యలు వంటి పరిణామాలతో దేశం ఒకరకమైన ఉద్విగ్న పరిస్థితులను ఎదుర్కొంది. సైన్యం పాక్‌కు దీటుగా బదులిచ్చినందుకు దేశ ప్రజలు గర్వపడ్డారు. కానీ, ఆ సైనికులను పంపిన తల్లులు మాత్రం అనుక్షణం ఊపిరి బిగపట్టుకొని, తమ బిడ్డ కోసం కలవరపడుతూనే ఉన్నారు.. ఉంటారు. ఇదే విషయాన్ని ప్రముఖ బాలీవుడ్ నటి అలియాభట్ ఒక ఎమోషనల్ పోస్టు ద్వారా వ్యక్తం చేశారు. "కొన్ని రోజులుగా పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. నిశ్శబ్దమే వినిపించింది. అంతా ఆందోళన. ప్రతి మాట, వార్త వెనక ఒకరకమైన టెన్షన్. ఆదివారం మనమంతా మదర్స్ డేను సంతోషంగా చేసుకున్నాం. ఆలింగనాలు ఇచ్చి పుచ్చుకున్నాం. దేశ రక్షణ కోసం హీరోలను పెంచిన తల్లుల గురించి ఆలోచించకుండా ఉండలేకపోయా. వారిది అంతులేని త్యాగం. ప్రతి సైనికుడి యూనిఫామ్ వెనక నిద్ర లేని రాత్రులు గడిపే అతడి తల్లి ఉంటుంది. తన బిడ్డకు ఏ రాత్రి జోలపాటలా ఉండదని ఆ తల్లికి తెలుసు. అనిశ్చితి.. ఒత్తిడితో కూడిన ఆ నిశ్శబ్దం ఏ క్షణమైనా బద్దలు కావొచ్చు. కానీ.. ప్రతి రాత్రి ఉద్రిక్తతలు లేని ప్రశాంతతను కోరుకుంటున్నాం. ఆ తల్లిదండ్రుల ధైర్యం ఈ దేశాన్ని ఎంతగానో కదిలిస్తోంది. పంటి బిగువున బాధను నొక్కిపెట్టిన వారికి ప్రతిక్షణం అండగా ఉంటాం. మా రక్షకుల కోసం, ఈ దేశం కోసం కలిసి నిలబడతాం. జైహింద్" అంటూ సుదీర్ఘ పోస్టు పెట్టారు.గతనెల 22న పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది పౌరులు మృతిచెందిన విషయం తెలిసిందే. అందుకు ప్రతీకారంగా భారత ఆర్మీ 'ఆపరేషన్ సిందూర్' పేరిట మెరుపుదాడులకు దిగింది. ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. కానీ పాక్ మాత్రం రెచ్చగొట్టే చర్యలకు యత్నించింది. నేరుగా ఎదుర్కోలేక అసత్య ప్రచారానికి పాల్పడింది. కానీ వాటన్నింటికి మన సైన్యం దీటుగా బదులిచ్చింది.

# ఓజీ.. ఈసారి ముగిద్దాం!



కథానాయకుడు పవన్ కల్యాణ్ తన చేతిలో ఉన్న చిత్రాల్ని చకచకా పూర్తి చేసేందుకు సిద్ధమయ్యారు. ఆయన ఇప్పటికే 'హరి హర వీరమల్లు' చిత్రీకరణను ముగించగా.. ఇప్పుడు 'ఓజీ'ని పూర్తి చేసేందుకు సమాయత్తమవుతున్నారు. సుజీత్ దర్శకత్వంలో ముస్తాబవుతున్న ఈ బహుభాషా చిత్రాన్ని డీవీవీ దానయ్య నిర్మిస్తున్నారు. ప్రియాంక అరుల్ మోహన్ కథానాయిక. ఇమ్రాన్ హష్మీ ప్రతినాయక పాత్ర పోషిస్తున్నారు. ఇప్పటికే ముగింపు దశకు చేరుకున్న ఈ సినిమా ఇప్పుడు తిరిగి చిత్రీకరణను ప్రారంభించుకుంది. ఈ విషయాన్ని చిత్ర వర్గాలు సోమవారం సామాజిక మాధ్యమాల వేదికగా ప్రకటించాయి. ఈ మేరకు సెట్లోని ఫొటోను పంచుకుంటూ "మళ్లీ మొదలైంది. ఈసారి ముగిద్దాం" అంటూ ఓ ఆసక్తికర వ్యాఖ్యను జోడించాయి. ఈ కొత్త షెడ్యూల్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోందని.. పవన్ ఈ నెల 14 లేదా 15న సెట్లోకి అడుగు పెట్టే అవకాశముందని తెలిసింది. తదుపరి షెడ్యూల్స్ విజయవాడ, ముంబయిల్లో జరగనున్నట్లు తెలుస్తోంది. గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమాలో పవన్ మునుపెన్నడూ చేయని శక్తిమంతమైన పాత్రలో కనువిందు చేయనున్నారు. దీనికి తమన్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు.

# సూపర్‌స్టార్... సూర్యకుమార్



నిజ జీవితంలో తనకున్న సూపర్‌స్టార్ ఇమేజ్‌కి తగ్గట్టుగా... అదే తరహా పాత్రలోనే తెరపైన సందడి చేయనున్నారు కన్నడ స్టార్ ఉపేంద్ర. మనం ఆరాధించే ప్రతి సూపర్‌స్టార్‌కి నివాళిగా ఈ పాత్ర నిలుస్తుందని చిత్రబృందం పేర్కొంది. రామ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న చిత్రంలో ఉపేంద్ర ఈ పాత్రని పోషిస్తున్నారు. భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. మహేశ్‌బాబు.పి దర్శకత్వం వహిస్తున్నారు. నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ నిర్మాతలు. ఇందులో ఉపేంద్ర... సూపర్‌స్టార్ సూర్యకుమార్ పాత్రలో సందడి చేయనున్నారు. 'అందనివాడు... అందరివాడు... మన సూర్యకుమార్' అంటూ సోమవారం ఆ పాత్రని పరిచయం చేస్తూ, లుక్‌ని విడుదల చేసింది చిత్రబృందం.

# బిస్లరీ వాటర్‌తో స్నానం చేసిన నటి శ్రీవిద్య



ఎవరి సమయంలో వారు బెట్టుగా ఉంటారు. నిర్మాతలను ఓ ఆటాడుకుంటారు. అలాంటి ఘటనే శ్రీవిద్య విషయంలోనూ జరిగిందట.కొంత మంది హీరోయిన్‌లు చాలా డిమాండింగ్‌గా ఉంటారు. నిర్మాతలను నానా రకాలుగా ఇబ్బంది పెడుతూ ఉంటారు. ఇందులో భాగంగా తాజాగా ఓ హీరోయిన్ సంబంధించిన వార్త ఒకటి వైరల్ అవుతుంది. ఆమె స్నానానికి కూడా బిస్లరీ వాటర్ కావాలని డిమాండ్ చేసిందట.నటి శ్రీవిద్య.. ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా వెలుగొందిన ఆమె తన యాక్టింగ్ తో సినీ పరిశ్రమలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. 800కి పైగా సినిమాల్లో నటించిన ఆమె, నటనతో పాటు- పాటలు పాడడంలోనూ, డబ్బింగ్‌లోనూ తన ప్రతిభను చాటారు. చైల్డ్ ఆర్టిస్ట్ నుంచి హీరోయిన్‌గా.. అటు-పై సపోర్టింగ్ రోల్స్ చేస్తూ అమ్మ, అక్క, చెల్లి, అత్త వంటి క్యారెక్టర్లతో అలరించారు. ఆమె పండించే భావోద్వేగాలకు ప్రేక్షకులు ఫిదా అయిపోయేవారు. అయితే ఓ తెలుగు సినిమా షూటింగ్ సమయంలో రాజమహేంద్రవరం వద్ద గోదావరి నీటితో స్నానం చేయాలంటే గ్లామర్ దెబ్బతింటు-oదని, తనకు కచ్చితంగా బిస్లరీ నీరు తెప్పించాలని పంతం పట్టిందట. అప్పట్లో లీటర్ బాటిల్ రూ.6. దీంతో తప్పేది లేక రెండు బకెట్ల బిస్లరీ నీటిని తెప్పిస్తే అప్పుడు ఆమె స్నానం చేశారట.

# జయం రవి,కెనిషాల మధ్య పెరిగిన బంధం



భార్య ఆర్తి కామెంట్స్‌కు కెనీషా ఘాటు జవాబు

హీరో జయం రవి ఇంటి గురించి రోజుకో వార్త వైరల్ అవుతున్న విషయం తెలిసిందే. ముందు నుంచి సింగర్ కెనీషా ఫ్రాన్సిస్ కి జయం రవి కి మధ్య రిలేషన్ ఉన్నట్లు రూమర్స్ నడుస్తున్నాయి. రీసెంట్‌గా ఓ పెళ్లికి వీరిద్దరు జంటగా హాజరవడంతో మరోసారి కోలీవుడ్ లో పుకార్లు మరింత పుంజుకున్నాయి. ఈ ఫోటో క్షణాల్లోనే సోషల్ మీడియా మొత్తం వైరల్ అవ్వడంతో ఇది చూసిన జయం రవి భార్య ఆర్తి సోషల్ మీడియాలో సంచలన పోస్ట్ చేసింది. 'మాకు చట్టరిత్య ఇంకా విడాకులు అవ్వలేదు, విడాకులు వచ్చేవరకు నేను ఆర్తి రవినే,18 సంవత్సరాలు నాతో కలిసి ఉన్న వ్యక్తి నన్ను ఇంట్లో నుండి గెంటేసి, పిల్లలను కూడా పట్టించుకోకుండా, వారి అవసరాలకు కావలసిన డబ్బు కూడా ఇవ్వడం లేదు' అంటూ షాకింగ్ పోస్ట్ చేసింది. అయితే ఈ మాటలపై తాజాగా సింగర్ కెనీషా రివర్స్ పంచ్ ఇచ్చింది.. ఎవరికీ లొంగని ఒక మగాడు.. ఏ మహిళతో అయితే ఆనందం ఉంటుందో ఆ మహిళ దగ్గరే ఉంటాడు. ఆ మహిళకే మనసు ఇస్తాడు. మౌనంగా ఉంటున్నాను కదా అని నన్ను లైట్ తీసుకోకు.. నా మౌనమే నా బలం' అంటూ ఆర్తికి పరోక్షంగా కొటేషన్‌తో కౌంటర్ ఇచ్చింది. దీంతో సింగర్ కెనీషా పెట్టిన పోస్ట్ ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారింది. అంటే దీని అర్థం ఆర్తి దగ్గర ప్రశాంతత లేకపోవడం వల్లే కెనిషాకి జయం రవి దగ్గరై ఆమెకు మనసిచ్చాడని పూర్తిగా అర్థమవుతుంది అంటూ నెటిజన్ల కామెంట్లు పెడుతున్నారు.

# అమెజాన్ ప్రైమ్‌లోనూ యాడ్స్




ప్రముఖ ఓటిటి స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియో యూజర్లకు షాక్ ఇవ్వబోతోంది. ప్రైమ్ వీడియోలో ఇకపై యాడ్స్ దర్శనం ఇవ్వనున్నాయి. వచ్చే నెల నుంచి సినిమాలు, షోల మధ్యలో ప్రకటనలు కనిపించనున్నాయి. ప్రకటనల్లేని వీడియో స్ట్రీమింగ్ సేవలు పొందాలంటే అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. ఈ మేరకు యూజర్లకు ఇ-మెయిల్స్ పంపిస్తోంది. అమెజాన్ ప్రైమ్ సబ్‌స్క్రిప్షన్ తీసుకున్న వారికి ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ మధ్యలో ప్రస్తుతం ఎలాంటి యాడ్స్ కనిపించడం లేదు. జూన్ 17 నుంచి మాత్రం పరిమితి సంఖ్యలో యాడ్స్ దర్శనం ఇవ్వనున్నాయి. మెరుగైన కంటెంట్‌ను అందించడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు- అమెజాన్ యూజర్లకు పంపిన మెయిల్స్‌లో పేర్కొంది. సంప్రదాయ టీవీ ఛానెళ్లు, ఇతర మాధ్యమాల మాదిరిగా కాకుండా 'అర్థవంతమైన' యాడ్స్ మాత్రమే ప్రదర్శిస్తామని తెలిపింది. ప్రస్తుత ప్రైమ్ మెంబర్ షిప్ ధరలో ఎలాంటి మార్పులూ చేయడం లేదని పేర్కొంది.యాడ్ ఫ్రీ ఎక్స్‌పీరియన్స్ కోరుకునే వారి కోసం కొత్తగా రెండు ప్లాన్లను అందుబాటులోకి తెచ్చింది. ప్రస్తుత ప్రైమ్ మెంబర్‌షిప్ ఉన్నవారు నెలవారీ రూ.129, ఏడాదికి రూ.699 చొప్పున యాడ్-ఆన్ ప్లాన్స్ తీసుకుంటే ఎలాంటి ప్రకటనలూ కనిపించవని తెలిపింది. జూన్ 17 నుంచి ఈ ప్యాక్స్ అందుబాటులోకి రానున్నాయని పేర్కొంది.